# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 128 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 28 జూన్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 128 28-06-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-





**దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తాం**

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ..

## మరో 5 దేశాలు..

# మోడీ సందర్శన



న్యూఢిల్లీ, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

మరో నాలుగు దేశాలతో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే వారం ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. ఈ టూర్‌లో భాగంగా బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ మేరకు అధికారులు గురువారం (జూన్ 26) ఈ సమాచారాన్ని అందించారు. బ్రెజిల్‌తో పాటు, ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాలను ప్రధాని మోదీ సందర్శిస్తారని తెలిపారు.

మరో నాలుగు దేశాలతో భారతదేశ సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే వారం ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. ఈ టూర్‌లో భాగంగా బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఈ మేరకు అధికారులు గురువారం (జూన్ 26) ఈ సమాచారాన్ని అందించారు. బ్రెజిల్‌తో పాటు, ఘనా, ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, నమీబియా దేశాలను ప్రధాని మోదీ సందర్శిస్తారని తెలిపారు.

అయితే, ప్రస్తుతానికి ప్రధాని మోదీ ప్రతిపాదిత పర్యటన గురించి ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ పర్యటనలో ప్రధాన దృష్టి జూలై 6 %-% 7 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగనున్న బ్రెజిల్ నగరమైన రియో ??డి జనీరో పర్యటనపైనే ఉంది. బ్రిక్స్ అనేది ప్రపంచంలోని 11 ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల సమూహం. ఇందులో ప్రపంచ జనాభాలో దాదాపు 49.5 శాతం, జిడిపిలో దాదాపు 40 శాతం. ప్రపంచ వాణిజ్యంలో దాదాపు 26 శాతం ఉన్నాయి.

బ్రిక్స్‌లో మొదట బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా, దక్షిణాఫ్రికా ఉన్నాయి. 2024 లో దీనిని ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ చేర్చడానికి విస్తరించారు.

ఇండోనేషియా 2025లో బ్రిక్స్ గ్రూప్

- తరువాయి 2లో..



## ఇజ్రాయెల్‌తో..

# ఉద్రిక్తతలు..

- గగనతలం మూసివేతను పొడిగించిన ఇరాన్
- ఇరాన్ గగనతలం పునఃప్రారంభం మరోసారి వాయిదా
- శనివారం మధ్యాహ్నం వరకు విమానాల రాకపోకలు నిలిపివేత
- ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడి
- ఇజ్రాయెల్‌తో 12 రోజుల ఘర్షణ నేపథ్యంలో ఈ పరిణామం
- ఇరాన్ అణు కేంద్రాలను దెబ్బతీశామన్న ఇజ్రాయెల్ రక్షణ దళాలు
- ఇజ్రాయెల్, అమెరికాపై తామే గెలిచామన్న ఖమేనీ

వివరాలు 2లో..

## గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు

# పారిశ్రామిక హోదా

- ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు
- వెల్‌నెస్, హ్యాపీనెస్ డెస్టినేషన్‌గా ఏపీని అభివృద్ధి చేస్తామని స్పష్టీకరణ
- రాష్ట్ర పర్యాటక సలహాదారుగా యోగా గురు బాబా రామ్‌దేవ్‌కు బాధ్యతలు
- పెట్టుబడిదారులకు గంటల్లోనే అనుమతులు, పరిశ్రమలకు ప్రోత్సాహకాల వెల్లువ
- నాలుగేళ్లలో హోటల్ గదుల సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యం






అమరావతి జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పర్యాటక చిత్రపటంలో అగ్రస్థానంలో నిలబెడతామని, గ్లోబల్ టూరిజం డెస్టినేషన్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. పర్యాటక రంగం రాష్ట్ర భవిష్యత్తుకు గేమ్ ఛేంజర్ వంటిదని, అందుకే ఈ రంగానికి పారిశ్రామిక హోదా కల్పించామని ఆయన స్పష్టం చేశారు. విజయవాడలోని మురళీ ఫార్చ్యూన్ హోటల్‌లో శుక్రవారం జరిగిన గ్లోబల్ ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫ్ఎస్‌టీ) టూరిజం కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వెల్‌నెస్, హ్యాపీనెస్ ఫ్యూచర్ డెస్టినేషన్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు

**ఐటీని మించి ఉద్యోగాలు**

భవిష్యత్తు మొత్తం పర్యాటక రంగానిదే అని, అన్ని 'ఇజం'ల కన్నా టూరిజమే గొప్పదని తాను దశాబ్దాల క్రితమే చెప్పిన మాట ఇప్పుడు నిజమవుతోందని చంద్రబాబు

- తరువాయి 2లో..

## టూరిజం సదస్సు - క్యారవాన్లను

# ప్రారంభించిన చంద్రబాబు




అమరావతి జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీలో పర్యాటక రంగానికి సరికొత్త ఉత్తేజం ఇచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ రంగంలో ఏకంగా ?2 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రణాళికలో భాగంగా విజయవాడలో శుక్రవారం టూరిజం కాన్‌క్లేవ్‌ను ఘనంగా నిర్వహించారు. సీఎం చంద్రబాబు ఈ కార్యక్రమానిక

ి ముఖ్య అతిథిగా

- తరువాయి 2లో..



## 'స్థానికం'లో బీసీ

# రిజర్వేషన్ల పెంపు..!!

### అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే : కృష్ణయ్య

హైదరాబాద్, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని వినియోగించుకుని రాష్ట్ర సర్కారు

- తరువాయి 2లో..

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## ఏపీలో భారీ వర్షాలు



అమరావతి జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ ను భారీ వర్షాలు ముంచెత్తనున్నాయి. ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాంధ్రలో అనేక ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని

- తరువాయి 2లో..

## జగన్ క్వాష్ పిటిషన్‌పై

# విచారణ జూలై 1కి వాయిదా

అమరావతి జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



పల్నాడు జిల్లా పర్యటనలో భాగంగా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య మృతికి కారణం మాజీ సీఎం వైఎస్ జగన్ అంటూ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ ఆయన బుధవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. నిన్న విచారణ చేయాల్సి ఉండగా నేటికి వాయిదా వేశారు. ఈ మేరకు ఇవాళ మరోసారి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. కోర్టులో క్వాష్ పిటిషన్లు దాఖలైన నేపథ్యంలో నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అదేవిధంగా తదుపరి విచారణను జూలై 1కి వాయిదా వేస్తున్నట్లుగా న్యాయమూర్తి వెల్లడించారు. కాగా, ఇదే కేసులో జగన్‌తో పాటు కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## వైజ్ఞానిక పథంలో..

నాలుగు దశాబ్దాల తరువాత మరొక భారతీయ వ్యోమగామి శభాంశు శుక్లా అంతరిక్షంలో అడుగు పెట్టడం దేశానికి గర్వకారణం. భూమికి నాలుగొందల కిలోమీటర్ల దూరంలో ఉన్న అంతరిక్ష పరిశోధనా కేంద్రంలో మువ్వన్నెల పతాకాన్ని ప్రదర్శించటం భారతీయులందరికీ సంతోషకరమైన అనుభూతి! భారత కాలమానం ప్రకారం %ొ% అమెరికాలోని ఫ్లోరిడా కెన్నడీ అంతరిక్ష పరిశోధనాకేంద్రం నుంచి బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు బయల్దేరిన వ్యోమనౌక గ్రీస్ %ొ% 28 గంటల పాటు ప్రయాణించి, గురువారం సాయంత్రం 4.30 గంటలకు అంతరిక్ష పరిశోధనాకేంద్రానికి విజయవంతంగా చేరింది. ఆ దృశ్యాలను దేశం టీవీల్లో ఆనందోత్సాహాలతో వీక్షించింది. అభివృద్ధి చెందిన దేశాల నుంచి వ్యోమగాములు అంతరిక్షంలోకి వెళ్లటం, రావటం ఇటీవలి కాలంలో సర్వ సాధారణ విషయమే అయినప్పటికీ- 1984లో రాకేశ్ శర్మ తరువాత మరొక భారతీయ పౌరుడు రోదసీ యాత్ర చేయడం ఇదే ప్రథమం. నాలుగు దేశాల అంతరిక్ష పరిశోధనా కేంద్రాలు సంయుక్తంగా తలపెట్టిన ఈ అంతరిక్ష అధ్యయన యాత్ర మానవాళి వైజ్ఞానిక పథంలో మరొక ముందడుగు.

నాటి సోవియట్ రష్యా సహకారంతో 1984 ఏప్రిల్ మూడో తేదీన అంతరిక్షంలోకి వెళ్లిన రాకేశ్ శర్మ రోదసీలో అడుగిడిన మొట్టమొదటి భారతీయ వ్యోమగామిగా చరిత్రలో నిలిచాడు. రష్యాకు చెందిన ఇద్దరు వ్యోమగాములు, రాకేశ్ శర్మ బృందం అంతరిక్షంలో ఏడు రోజుల 21.40 గంటల పాటు గడిపింది. బయో మెడిసిన్, రిమోట్ సెన్సింగ్ తదితర రంగాల్లో 43 రకాల పరిశోధనలు చేసింది. వాతావరణం లేని రోదసీలో మందుల పనివిధానం ఎలా ఉంటుందో సాగించిన ప్రయోగం తరువాతి కాలంలో వ్యోమగాముల ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మరింత స్పష్టపరిచింది. ఒక భారతీయుడు రోదసీలో తొలి అడుగు వేయటానికి నాటి సోవియట్ సోషలిస్టు రష్యా అందించిన సహకారం చాలా గొప్పది. మనదేశం నుంచి రాకేశ్ శర్మ ఎంపికయ్యాక యూరీ గగారిన్ స్పేస్ సెంటర్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. దిగ్విజయంగా యాత్రను ముగించాక- రాకేశ్ శర్మను కూడా తన వ్యోమగాముల స్థాయిలోనే గుర్తించి, యుఎస్ఎస్ఆర్ హీరో పురస్కారంతో గౌరవించింది. భారతదేశం కూడా రష్యన్ వ్యోమగాములు యూరీ మాలిషెవ్, గెన్నాడీ స్ట్రోకలోవ్ లు ఇద్దరికీ అశోకచక్ర పురస్కారం అందించింది. రెండు దేశాల మధ్య గొప్ప సుహృద్భావం పతాక స్థాయిలో ప్రదర్శితమైన సందర్భం అది. దానికి ముందూ, ఆ తరువాత కూడా అంతరిక్ష పరిశోధనల్లో రష్యా మన దేశానికి గొప్ప శాస్త్ర, సాంకేతిక సహకారం అందించింది.

తాజా రోదసీ అధ్యయనం అమెరికా నేతృత్వాన పోలండ్, హంగేరీ, ఇండియాల నుంచి ఒక్కొక్కరు చొప్పున మొత్తం నలుగురు వ్యోమగాముల బృందంతో సాగుతోంది. అంతరిక్ష కేంద్రంలో ఉండి, 14 రోజుల పాటు బృందం పరిశోధనలు నిర్వహిస్తుంది. మొత్తం 60 అంశాలపై పరిశోధనలు చేయాలని నిర్ణయించగా, ఇందులో మన ఇస్రో ప్రతిపాదించిన అంశాలు తొమ్మిది ఉన్నాయి. దీర్ఘకాలం పాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ఈ బృందం పరిశోధిస్తుంది. అంతరిక్షంలో ఉన్నప్పుడు కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగ నిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం గురించి అధ్యయనం చేస్తుంది. ఈ పరిశోధనల ద్వారా చేసే నిర్ధారణలు అక్కడి పరిస్థితులను అర్థం చేసుకోవటానికి, అధిగమించటానికి దోహదపడతాయి. నూతన ఆవిష్కరణలు చేయటానికి ప్రేరణ కలిగిస్తాయి.

అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధనాకేంద్రం 90 నిమిషాలకొకసారి భూమి చుట్టూ తిరుగుతూ ఉన్నప్పుడు- అక్కడి నుంచి భూమి ఒక రంగుల బంతి వలె గోచరిస్తుంది. అన్ని దేశాలకూ, అన్ని దేశాల ప్రజలకూ ఆవాసంగా ఉన్న భూగోళం%ొ% 'ఎల్ల లోకము ఒక్క ఇల్లై %ొ%' సాగాలన్న మహాకవి గురజాడ మాటలకు గుర్తుగా కనపడుతుంది. శుభాంశు శుక్లా అంతరిక్షంలోకెళ్లినప్పుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ఆకాంక్షించినట్టు %ొ% 'ప్రపంచమంతా ఒక్కటే అన్న వసుధైక భావన'కు శాస్త్రవిజ్ఞానం సహాయకారి కావాలి! సైన్సును ఇరుకు భావాల్లోకి ఇరికించకుండాబీ వ్యాపార, ఆధిపత్య అవసరాలకు సాధనంగా వాడకుండా ఉండే విశాల హృదయాన్ని ప్రపంచం సాధించాలి. పెట్టుబడుల కట్టుబడితో నిర్మించని సమతా సమాజాలతోనే అలాంటి స్వప్నం సాకారం అవుతుంది!

# దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తాం

## ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ..





అమరావతి జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**టిడ్కో ఇళ్లపై లబ్ధిదారులకు శుభవార్త చెప్పారు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ.. ప్రకాశం జిల్లా పర్యటనలో ఉన్న ఆయన.. మాట్లాడుతూ.. లబ్దిదారులకు దీపావళి నాటికి టిడ్కో ఇళ్లు అందజేస్తామని వెల్లడించారు.. గత ప్రభుత్వ విధానాలతో రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు వచ్చినా.. ఉన్నా.. ప్రజల సంక్షేమానికి, రాష్ట్ర అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తున్నాం అని తెలిపారు.. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. మున్సిపాలిటీలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో మౌలిక వసతులు కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు మంత్రి నారాయణ..**

కాగా, ఇప్పటికే టిడ్కో ద్వారా నిర్మించిన ఇళ్లను అప్పగించే పనులు వేగవంతం చేసేందుకు సహకరించాలని ఇప్పటికే బ్యాంకర్లను మంత్రి నారాయణ కోరిన విషయం విదితమే.. బుధవారం ఏడీసీఎల్ భవనంలో బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఆయన.. పీఎంఏవై పథకం విజయవంతానికి బ్యాంకర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఇక, దీపావళి నాటికి ఇళ్లను పూర్తి చేయడానికి పెండింగ్ నిధులను విడుదల చేయాలని, కొత్త రుణాలను అందించడంలోనూ ప్రభుత్వానికి సహకరించాలని మంత్రి నారాయణ విజ్ఞప్తి చేసిన విషయం విదితమే..



## సమ్మె ప్రకటించిన జూనియర్ డాక్టర్లు

హైదరాబాద్ జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలంగాణలో జూనియర్ డాక్టర్లు సమ్మె ప్రకటించారు. ఈ నెల 30వ తేదీ లోపు తమ డిమాండ్లను నెరవేర్చాలని.. లేకపోతే నిరవధిక సమ్మె చేపడతామని జూడాలు వెల్లడించారు. జనవరి నెల స్టైపెండ్ చెల్లించాలని, నియామక ప్రక్రియ వేగవంతం చేయాలని, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్ అసోసియేషన్ శుక్రవారం డిమాండ్ చేసింది. తమ డిమాండ్లపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని.. లేకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించింది. అత్యవసర సేవలు తప్ప.. అన్ని సేవలను బహిష్కరిస్తామని తేల్చి చెప్పింది. ఇప్పటికే జూడాలు సమ్మె చేసేందుకు ప్రయత్నించగా.. ప్రభుత్వం వారితో చర్చలు జరిపి సమ్మెను విరమింపజేసింది.

## ఇజ్రాయెల్‌తో.. ఉద్రిక్తతలు..

ఇజ్రాయెల్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ దేశ గగనతలాన్ని పూర్తిస్థాయిలో పునఃప్రారంభించే నిర్ణయాన్ని శనివారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. దేశంలోని ఉత్తర, పశ్చిమ, దక్షిణ ప్రాంతాల గగనతలంపై ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ ఐఆర్ఎన్ఏ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇరాన్ రోడ్లు, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రతినిధి మజిద్ అఖవాన్ తెలిపారు. ఇప్పటికే దేశ తూర్పు గగనతలాన్ని దేశీయ, అంతర్జాతీయ విమాన సర్వీసుల కోసం తెరిచామని, మిగిలిన గగనతలాన్ని శనివారం వరకు మూసివేస్తున్నామని ఆయన వెల్లడించారు. దశలవారీగా విమాన గగనతలాన్ని ఘర్షణలకు ముందున్న స్థాయికి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. జూన్ 13న ఇజ్రాయెల్ దళాలు టెహ్రాన్ సహా ఇతర ప్రాంతాలపై వైమానిక దాడులు జరపడంతో ఇరాన్ తమ గగనతలాన్ని పూర్తిగా మూసివేసింది. ఇరు దేశాల మధ్య 12 రోజుల పాటు తీవ్ర వైమానిక ఘర్షణలు కొనసాగాయి. అనంతరం మంగళవారం ఇరు పక్షాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. మరోవైపు, ఇరాన్‌పై జరిపిన 12 రోజుల సైనిక చర్యలో ఆ దేశ అణు కార్యక్రమానికి భారీ నష్టం కలిగించామని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్) ప్రకటించాయి. అయితే ఈ యుద్ధంలో ఇజ్రాయెల్, అమెరికాపై తామే గెలిచామని ఇరాన్ సుప్రీంనేత ఆయతుల్లా ఖమేనీ ప్రకటించుకోవడం గమనార్హం.

## మరో 5 దేశాలు.. మోడీ సందర్శన

చేరనుంది. ఈ బృందం శిఖరాగ్ర సమావేశం గ్లోబల్ సౌత్ఆసక్తులు, ఆకాంక్షలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం సహా అనేక అంశాలను చర్చించే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి. గ్లోబల్ సౌత్ అనే పదాన్ని సాధారణంగా ఆర్థికంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలను సూచించడానికి ఉపయోగిస్తారు. ఉగ్రవాద సవాళ్లను ఎదుర్కోవడానికి ఐక్యంగా కృషి చేయాలని భారత్ పిలుపునిస్తోంది. బ్రెజిల్ ద్వైపాక్షిక పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డా సిల్వాతో కూడా విస్తృత చర్చలు జరపనున్నట్లు సమాచారం. బ్రెజిల్‌లో మోదీ పర్యటనను కొనసాగించాలని భారత పక్షం నిర్ణయించింది. అదే సమయంలో, గ్లోబల్ సౌత్ దేశాలతో సంబంధాలను పెంచుకునే భారతదేశం ప్రయత్నాల్లో భాగంగా, ప్రధాని మోదీ ట్రినిడాడ్, టొబాగో, అర్జెంటీనా, ఘనా, నమీబియాలను సందర్శిస్తారు. అదే సమయంలో, చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడంలేదని సమాచారం.

## గేమ్ చేంజర్ కాబట్టే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా

అన్నారు. "వ్యవసాయం, ఐటీ, తయారీ రంగాల కన్నా ఎక్కువగా ఉద్యోగాలు కల్పించే సత్తా ఒక్క పర్యాటక రంగానికే ఉంది. ఈ రంగం 20 శాతం వృద్ధి సాధించగలదు. పెట్టుబడులను ఆకర్షించేలా, ప్రజలకు ఆరోగ్యం, సంపద, ఆనందాన్ని పంచేలా 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ' నినాదంతో ముందుకు వెళ్తున్నాం," అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో కలియుగ దైవం వేంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీశైలం సహా అనేక పుణ్యక్షేత్రాలు, వెయ్యి కిలోమీటర్ల సుదీర్ఘ తీరప్రాంతం, కోనసీమ అందాలు, హార్సిలీ హిల్స్ వంటివి ఏపీకి గొప్ప ఆకర్షణలని ఆయన పేర్కొన్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా చేపడుతున్నట్లు తెలిపారు.

**పెట్టుబడులకు రెడ్ కార్పెట్**

రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులకు అత్యంత వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. "అనుమతుల కోసం ఒక్క గంట కూడా వృథా కానివ్వం. రియల్ టైంలో అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని అమలు చేస్తున్నాం. మా ప్రభుత్వంలో అవినీతికి తావులేదు, కేవలం పారదర్శకత, జవాబుదారీతనం మాత్రమే ఉంటాయి," అని ఆయన స్పష్టం చేశారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలతో పాటు అనేక ప్రోత్సాహకాలు అందిస్తామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 3 వేల హోటల్ గదులు ఉండగా, రాబోయే నాలుగేళ్లలో ఈ సంఖ్యను 15 వేలకు పెంచడమే లక్ష్యమని ఆయన వెల్లడించారు. ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులకు మరిన్ని ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.

**టూరిజం సలహాదారుగా బాబా రామ్‌దేవ్**

ఈ సందర్భంగా, రాష్ట్రంలో వెల్‌నెస్ టూరిజాన్ని ప్రోత్సహించేందుకు పర్యాటక సలహాదారుగా వ్యవహరించాలని బాబా రామ్‌దేవ్ ను చంద్రబాబు కోరారు. "యోగా ద్వారా ప్రజల్ని మీరు ఎలా ప్రభావితం చేశారో, అదే విధంగా ఏపీ పర్యాటక రంగానికి బ్రాండింగ్ చేసి పెట్టుబడులు తీసుకురావాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. మదనపల్లిలో ఏర్పాటు చేయబోయే వెల్‌నెస్ సెంటర్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో తీర్చిదిద్దాలని కోరారు.

**గత అనుభవంతో భవిష్యత్ ప్రణాళిక**

మూడు దశాబ్దాల క్రితం తాను ఐటీ రంగాన్ని ప్రోత్సహించినప్పుడు ఎవరూ నమ్మలేదని, కానీ ఇప్పుడు దాని ఫలాలను తెలుగువారే ప్రపంచవ్యాప్తంగా అందుకుంటున్నారని చంద్రబాబు గుర్తుచేశారు. "అప్పుడు ప్రతి కుటుంబంలో ఒక ఐటీ నిపుణుడు ఉండాలని అన్నాను. ఇప్పుడు 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అనే నినాదాన్ని ఇస్తున్నాను. ఈ లక్ష్యం కూడా త్వరలోనే నెరవేరుతుంది. ఏపీలో మీ పెట్టుబడి సురక్షితం. ఇదే సరైన సమయం, ఇప్పుడు కాకపోతే అవకాశం కోల్పోతారు" అంటూ పెట్టుబడిదారులకు పిలుపునిచ్చారు. త్వరలో అమరావతిలో క్వాంటం వ్యాలీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని విస్తృతంగా అమలు చేస్తామన్నారు. ఆగస్టు 15 నాటికి ప్రభుత్వ పౌరసేవలన్నీ వాట్సాప్ ద్వారానే అందిస్తామని, ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని ఆయన హామీ ఇచ్చారు.

## టూరిజం సదస్సు క్యారవాన్లను ప్రారంభించిన చంద్రబాబు

హాజరయ్యారు. ఈ సదస్సులో ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి సీఎం చంద్రబాబు పర్యాటక క్యారవాన్లను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

**రాయితీలు, ప్రోత్సాహకాలు..**

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధికి ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవడమే ఈ కాన్‌క్లేవ్ ముఖ్య ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. పెట్టుబడులను సులభతరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టుల కు పారిశ్రామిక హోదా కల్పించిందని, ఈ నిర్ణయం ద్వారా పర్యాటక రంగంలో పరిశ్రమలకు లభించే అన్ని రకాల ప్రోత్సాహకాలు, రాయితీలు వర్తించనున్నట్టు చెప్పారు. ఈ సదస్సు వేదికగా ఏపీ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) సుమారు 10,039 కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పందాలను కుదుర్చుకోనుంది.

**మెయిన్ సిటీస్‌లో అతిపెద్ద హొటళ్లు..**

రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలలో భారీ హోటళ్ల నిర్మాణానికి సంబంధించిన ఒప్పందాలు కూడా ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ పెట్టుబడులతో రాష్ట్రంలో పర్యాటక మౌలిక సదుపాయాలు మెరుగుపడటంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా భారీగా పెరుగుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం పర్యాటక రంగంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల పారిశ్రామిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## 'స్థానికం'లో బీసీ రిజర్వేషన్ల పెంపు..!!

బీసీ రిజర్వేషన్లు పెంచాలన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ కేంద్రంపై నెపం నెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి అనుగుణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెసను డిమాండ్ చేశారు...

## బంగాళాఖాతంలో అల్పపీడనం

విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు అప్రమత్తంగా వుండాలని సూచించారు. కాగా, వాయువ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్‌ను ఆనుకొని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. త్వరలో అల్ప పీడనంగా మారే అవకాశం ఉందని చెప్పారు. ఈ ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాబోయే 24 గంటల్లో ఉత్తర కోస్తాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని, దక్షిణ కోస్తాంధ్రలో అనేక ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. తీరం వెంబడి 50-60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని, మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
https://epaper.teluguraastram.com
అమలాపురం జూన్ 28, శనివారం 2025


# గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి సమీక్ష

విశాఖపట్నం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**జూలై 9న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు సంబంధించి జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగం చేయవలసిన ఏర్పాట్లపై జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ ప్రజా ఆరోగ్యపు అధికారులతో గురువారం ఆయన చాంబర్లో సమీక్ష నిర్వహించారు.**



ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరి ప్రదక్షిణకు లక్షలాదిమంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొంటారని, అందుకు జీవీఎంసీ పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, దోమల నియంత్రణ మొదలైన వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తలపై జీవీఎంసీ సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూపర్వైజర్లు, పిఎంయు సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. భక్తులు నడిచే దారి పొడుగునా పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసేందుకు ఒక రూట్ మ్యాప్ ను ఏర్పాటు ఏర్పాటు చేసి ఆయా ప్రాంతాలలో పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయాలన్నారు. జీవీఎంసీ బయాలజిస్ట్ విభాగం అవసరమైనచోట్ల దోమల నివారణకు స్ప్రేయింగ్, ఫాగింగ్ చేసేందుకు సిద్ధంగా ఉండాలన్నారు.

# నగరాభివృద్ధి, సుందరీకరణపై దృష్టి సారించండి



## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

విశాఖపట్నం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**నగరాభివృద్ధి, నగర సుందరీకరణ పై దృష్టి సారించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లోగల సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారుల తో ఇంజనీరింగ్ విభాగం పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.**

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరాభివృద్ధి తో పాటు నగర సుందరీ కరణ పై దృష్టి సారించాలన్నారు. నగరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షక ఇంజనీర్ల పరిధిలో జోన్ల వారీగా మొత్తంగా చేపట్టిన పనులు,ప్రధాన పనులు, ఎంత మొత్తం నిధులతో నిధులతో చేపట్టారు ?ఎన్ని పనులు పూర్తయినవి,జరుగుచున్నవి, పూర్తి కావాల్సినవి , తదితర విషయాలపై పర్యవేక్షక ఇంజనీర్లతో సమీక్షించి, పూర్తయిన పనులతో పాటు వాటి నిధుల వివరాలను అడిగి తెలుసుకొని, చేపట్టిన ,చేపట్టబోవు పలు ప్రాజెక్టులపై సమీక్షించారు.అన్ని జోన్లలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో నివేదిక ఇవ్వాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు. అనంతరం మధురవాడ లో చేపట్టబోవు భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ కు సంబంధించిన ప్రాజెక్టు పనులపై ఇంటర్నేషనల్ ఫైనాన్సు కార్పొరేషన్ ప్రతినిధులు, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు.

నగరంలో అన్ని జోన్లలో చేపట్టిన బీటీ రోడ్లు, సిసి రోడ్లు, కాలువలు, తాగునీటి పైప్లైన్లు, వీధి దీపాల కొరకు భూగర్భ కేబుల్ పనులు, మెకానికల్ , గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్, స్వీపింగ్ మిషన్ , విద్యుత్ దీపాల నిర్వహణ, భూగర్భ మురుగునీటి కాలువల పనులు మొదలైన వాటి పనుల వివరాలను పర్యవేక్షక ఇంజనీర్లు కమిషనర్ కు వివరించారు. సింహాచలం గిరి ప్రదక్షిణ మార్గంలో, బీచ్ నుండి ఎండాడ కు అనుసంధాన మార్గంలో, అనకాపల్లి పెరుగు బజార్ మార్గంలో రోడ్డు పనులు, పలుచోట్ల మాస్టర్ ప్లాన్ రోడ్ల పనులు,తగరపువలస,చిల్లపేట వద్ద పైప్ లైన్ పనులు తదితర పూర్తి చేయవలసిన పనుల వివరాలను కార్యనిర్వాహక ఇంజనీర్లు కమిషనర్ కు వివరించారు.

అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పూర్తి కావాల్సిన ఆయా పనులను వెంటనే పూర్తిచేసేలా గుత్తేదారులకు ఆదేశించాలని, టెండర్లు పూర్తయిన వెంటనే సంబంధిత గుత్తేదారులు కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం నిర్ణీత కాలంలో పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని,ఆయా పనులలో వార్డు ఎమినిటీ కార్యదర్శులను భాగస్వామ్యం చేయాలని, నగర సుందరీకరణ పై ప్రత్యేక దృష్టి సారించాలని, విశాఖ ఎయిర్ పోర్ట్ నుండి వీఐపీ రోడ్డు వరకు సెంటర్ మీడియన్ లలో పచ్చదనం, పెయింటింగ్, రోడ్లపై జీబ్రా క్రాసింగ్ ,కూడళ్ళ వద్ద పెయింటింగ్ పనులకు అంచనాలు తయారు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్లను కమిషనర్ ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, కె.వి.ఎన్ రవి, పి.వి.వి సత్యనారాయణ రాజు, సంపత్ కుమార్, కె.శ్రీనివాసరావు, వై.కృష్ణారావు, అందరు కార్యనిర్వాహక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కనీసం ముగ్గురు పిల్లల్ని కనండి: ఎలాన్ మస్క్

**వాషింగ్టన్: అధిక సంతానం పర్యావరణానికి హాని కలిగిస్తుందనే వాదనను టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ తరచూ తోసిపుచ్చుతుంటారనే విషయం తెలిసిందే. తాజాగా మరోసారి ఆయన అదేతరహా అభిప్రాయం వ్యక్తంచేశారు. అమెరికాలో జననాల సంఖ్య తగ్గుతుండడంపై మస్క్ ఆందోళన వ్యక్తంచేశారు. పలు సమస్యల వల్ల ప్రపంచవ్యాప్తంగా జననాల రేటు తగ్గుతుందని.. దానిని నివారించాలంటే సంతానం కనగలిగేవారు కనీసం ముగ్గురికి జన్మనివ్వాలని సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు.**



ప్రపంచదేశాల్లో తగ్గుతున్న జనాభా స్థాయిలను నిలబెట్టడానికి మహిళలు సగటున ముగ్గురు పిల్లలను కనాలని పేర్కొన్న ఫార్చ్యూన్ నివేదికను ఉటంకిస్తూ.. మస్క్ ఈ పోస్టు చేశారు. నివేదిక ప్రకారం ధనిక దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ వంటి దేశాల్లో జననాల రేటు ప్రతి ఏడాదికి తగ్గుతుండడం వల్ల జనాభా క్రమంగా పడిపోతుందని నిపుణులు పేర్కొన్నారు. దీనిని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురు పిల్లలను కనాలని సూచించారు. యూఎస్ వంటి దేశాల్లో జననాల రేటు తగ్గుతుండడం వల్ల వారి నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని మస్క్ హెచ్చరించారు. తన మాటలను నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని రాసుకొచ్చారు.

ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి జనాభా నిధి సైతం ఆందోళన వ్యక్తంచేసింది. ఇటీవల యూఎన్ఎఫ్పీఏ విడుదల చేసిన నివేదిక.. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేట్లు క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు వెల్లడించింది. పలు ఆరోగ్య సమస్యల వల్ల దాదాపు వందల మిలియన్ల మంది ప్రజలు తాము కోరుకున్నంతమంది పిల్లలను కనలేకపోతున్నారని ఏజెన్సీ పేర్కొంది. సరైన భాగస్వామి దొరకకపోవడం, పిల్లలను పెంచడానికి అధిక ఖర్చులు వంటి విషయాలు కూడా దీనికి కారణమవుతున్నాయని తెలిపింది. మరోవైపు సంతానోత్పత్తి రేటును తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతిని సాధించిందని యూఎన్ఎఫ్పీఏ భారత ప్రతినిధి ఆండ్రియా ఎం.వోజ్నార్ పేర్కొన్నారు. 1970లలో దేశంలోని మహిళలు 5 మందికి పైగా పిల్లలను కనేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య తగ్గిందని అన్నారు.

### పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

# జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి ను మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ జీవీఎంసీ అభివృద్ధిలో భాగంగా లా అండ్ ఆర్డర్ , ట్రాఫిక్ తదితర సమస్యలపై పరస్పరం చర్చించుకున్నారు.

## విశాఖ పోర్టు చైర్ పర్సన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విశాఖ పోర్టు అథారిటీ చైర్ పర్సన్ డాక్టర్ అంగముత్తు ను మర్యాదపూర్వకంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ విశాఖ పోర్ట్ అథారిటీ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో గురువారం కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ విశాఖ అభివృద్ధిపై పరస్పరం చర్చించుకున్నారు. తదుపరి పోర్ట్ అథారిటీ చైర్ పర్సన్ జీవీఎంసీ కమిషనర్ కు జ్ఞాపికను అందించారు.

### మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల

# సమస్యలు పరిష్కరించండి

### జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు

మచిలీపట్నం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు నేతల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద టెంట్ వేసుకొని గత తొమ్మిది రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో గత 30 సంవత్సరాలుగా ఇంజనీరింగ్ విభాగంలో ఔట్‌సోర్సింగ్ కార్మికులుగా వాటర్ సప్లై, వీధి దీపాలు నిర్వహణ, పార్కులు, వర్క్ ఇన్‌స్పెక్టర్లుగా, ఆఫీస్ అటెండర్లు, పంపు ఆపరేటర్లుగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. వీరికి అర కొర జీతం రూ.13,087 అందిస్తున్నారని, ఇది వారి కుటుంబ పోషణకు సరిపోవడం లేదని చెప్పారు. అంతేకాకుండా వీరికి ఎటువంటి సంక్షేమ పథకాలు కూడా అందని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా నీటి సరఫరా, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ అన్ని విభాగాల వారికి టెక్నికల్ రూ.29,200, నాన్ టెక్నికల్ రూ.24,500 వేతనాలు అమలు చేయాలన్నారు. 10 సంవత్సరాలు పైబడిన ఇంజనీరింగ్ మున్సిపల్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు, ఏపీసీఓఎస్ రద్దు చేస్తే కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, పర్మినెంట్ కార్మికుల వలే పదవి విరమణ వయస్సును ఏపీసీఓఎస్ కార్మికులందరిని 60 సంవత్సరాలు నుండి 62 సంవత్సరాలకు పెంచాలని, ఇతర ఉద్యోగుల మాదిరిగా గ్రాడ్యూటితో పాటు కనీస పెన్షన్ 10 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం 28 జూన్ 2025

# మహారాష్ట్ర " పూణ్ణే" లో మహాత్మా జ్యోతిరావ్ పూలే " సమతాభూమి (సమాధి ) ని పూలే ఇంటిని, స్కూల్ ని సందర్శించి ఘనంగా " నివాళులు అర్పించిన ఏమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు .



**అమలాపురం, జూన్ 27 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

మహారాష్ట్ర " పూణ్ణే" లో మహాత్మా జ్యోతిరావ్ పూలే " సమతాభూమి (సమాధి ) ని పూలే ఇంటిని, స్కూల్ ని సందర్శించి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు నివాళు లర్పించారు.

ఆయన వెంట రాష్ట్ర సెల్ ఉపధ్యక్షులు పొలమూరి ధర్మపాల్ , మంథా ఫణి , బోళ్ళ సతీష్ , దంతులూరి వాసురాజు , అశోక్ , ఈతకోట నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.





## ఐ పోలవరం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ



**ఐ పోలవరం జూన్ 27 తెలుగు రాష్ట్రం విలేఖరి):**

ఐ .పోలవరం మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఐ పోలవరం మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా సవరపు వెంకట్ మాదిగ ఉపాధ్యక్షులుగా నేదునూరి హరి కొమనపల్లి సత్య, ప్రధాన కార్యదర్శిగా ముమ్మిడివరం మన్యం, మండల కార్యదర్శిగా లంక వెంకట్ ,కమిటీ సభ్యులుగా లంక రాజు సవరపు షరీఫ్ కొమనపల్లి చిన్న , ఉందుర్తి నాని బాబు, ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు యువకులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్న దేవస్థానానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం

### - 28 రోజులకు రూ.1.45 కోట్లు- హుండీలలో పువ్వులు.. పాడైన కరెన్సీ నోట్లు



**ఆత్రేయపురం, జూన్ 27, తెలుగు రాష్ట్రం విలేఖరి):**

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి ఈనెల రికార్డు స్థాయిలో 1 కోటి 45 లక్షల రూపాయలు హుండీ ఆదాయం లభించింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. 28 రోజులకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన హుండీలు, ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీల నుంచి రూ.1,22,85,766, అన్న ప్రసాద హుండీల నుంచి రూ.22,30,833 వెరసి రూ.1,45,16,599 ఆదాయం వచ్చిందని డీసీ చక్రధరరావు తెలిపారు. అలాగే 37 గ్రాముల బంగారం, 890 గ్రాముల వెండి, పలు విదేశాల కరెన్సీ నోట్లు వచ్చాయని చెప్పారు.అయితే దేవస్థానం అధికారులు ఎంతగా అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొందరు భక్తులు హుండీలలో పువ్వులు, తులసి ఆకులు వేయడంతో చాలా కరెన్సీ నోట్లు పాడైపోయాయి. ఆలయ ప్రాంగణంలో పలు చోట్ల ఫ్లెక్సీల పైనా, ప్రతి హుండీ పైనా పువ్వులు, ఆకులు వేయవద్దని సూచనలు ఉన్నా కొందరు భక్తులు అవగాహనా రాహిత్యంతో పువ్వులు, ఆకులు వేస్తుండడంతో కరెన్సీ నోట్లు పాడైపోతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకొని భక్తులు హుండీలలో నగదు, నాణేలు మాత్రమే వేయాలని, పువ్వులు, ఆకులు వేయవద్దని డీసీ చక్రధరరావు కోరారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, పలివెల శ్రీ ఉమా కొప్పేశ్వర స్వామి దేవస్థానం, కార్యనిర్వహణాధికారి పి.వి.వి.ఎస్..కామేశ్వరరావు, గోపాలపురం గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి బి..కిరణ్ పర్యవేక్షణలో లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకస్వాములు, శ్రీవారి సేవకులు, దేవస్థానం సిబ్బంది, రావులపాలెం కెనరా బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.





## మిషన్ వాత్సల్య - పీఎంకేర్ పథకం కింద దేశంలోనే

# తూర్పు గోదావరి జిల్లాలో మొదటి చెక్కు అందజేత

**-చిన్నారుల సంక్షేమ కార్యక్రమాలన్నీ మిషన్ వాత్సల్య పరిధిలోకి - రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి , - జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి**



రాజమహేంద్రవరం, జూన్ 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారతదేశం లోనే మొట్టమొదటి మిషన్ వాత్సల్య - పీఎం కేర్ చెక్కును తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సుమా మణికీ అంద జేస్తున్నట్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలియజేశారు. శుక్రవారం ఉదయం స్థానిక పోలీసు కల్యాణ మండపంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శాసన పరిషత్ సభ్యులు సోము వీర్రాజు, రాజమండ్రి పట్టణ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజమండ్రి గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతో కలిసి కొవ్వూరు మండలం దొమ్మేరు కు చెందిన సుమ మణికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ... "మానవ సేవే మాధవ సేవ" అనే సూక్తికి ఈ కార్యక్రమమే ఉదాహరణ అని చెప్పారు. దేహం దేవాలయం అయితే, అందులోని జీవుడే నారాయణుడని స్కాంద పురాణం పేర్కొంటోందని అన్నారు. దేశంలో కోవిడ్ కారణంగా 15 కోట్ల మంది మృతి చెందుతారని, దీనికి కారణం పరిశుభ్రతపై భారతీయులు శ్రద్ధ వహించక పోవడమేనని ఒక అంతర్జాతీయ సంస్థ నివేదిక ఇచ్చినట్లు చెప్పారు.కానీ నరేంద్ర మోది చేపట్టిన స్వచ్ఛభారత్, ఇతర పటిష్ట విధానాల వల్ల కోవిడ్ మరణాలను గణనీయంగా తగ్గించగలిగామని చెప్పారు. దేశంలో వ్యాక్సిన్లు తయారీకి కూడా భారత ప్రభుత్వం మద్దతు ఇచ్చిందని చెప్పారు. కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలను వారి బంధువులు సైతం ఆదరించలేదన్నారు. ఆ సమయంలో ప్రధాని అండగా నిలిచారని, వారి కోసం పీఎం కేర్ పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రధాని చైర్ పర్సన్ గా, కేంద్ర ఆర్థిక, రక్షణ, హోమ్ శాఖ మంత్రులతో పాటు పారిశ్రామికవేత్తలు సభ్యులుగా ఉండే పిఎం కేర్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేసిందని చెప్పారు. 10 లక్షల రూపాయలను ఫిక్స్డ్ డిపాజిట్ చేసి లబ్ధిదారుకు 23 సంవత్సరాలు నిండిన తర్వాత అందజేయటం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అందులో భాగంగా దేశంలో మొదటి చెక్కును ప్రత్తిపాటి సునియా సుమ మణికి అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె భవిష్యత్తుకు వినియోగిస్తానన్న సుమమణిని, ఆమె భర్తను ఎంపీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.... పి ఎం కేర్ పథకం చాలా గొప్ప పథకం అని, ఈ పథకం ప్రవేశ పెట్టిన సందర్భంలో ఆనాడు తెలియకపోవచ్చుని, కానీ నేడు అది లబ్ధిదారుకు ఎంతగా ఉపయోగ పడుతుందో అన్న విషయం నేడు అర్థమవుతోందని చెప్పారు. ఇది ప్రధాని దూర దృష్టికి సంకేతమని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోది ఆలోచన వలన సుమ మణి వంటి ఎందరో వ్యక్తులకి న్యాయం జరిగినట్లు చెప్పారు. కోవిడ్ క్లిష్ట సమయంలో కూడా ఏఎన్ఎంలు సేవలందించారని ప్రశంసించారు. గత ప్రభుత్వం కోవిడ్ మరణాలపై సరైన లెక్కలు చెప్పలేదని విమర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ... పిఎం కేర్ ద్వారా దేశంలోనే మొదటి చెక్కును అంద జేయటం అభినందనీయమన్నారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన ఆర్థిక విధానాల వల్ల ప్రస్తుతం మన ఆర్థిక వ్యవస్థ ఇంగ్లాండ్ ను అధిగమించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... కోవిడ్ బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వంతో పాటు ప్రజల బాధ్యతతో వ్యవహరించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం 3500 ల అంగన్వాడి కేంద్రాలను అప్ గ్రేడ్ చేసిందని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్నం భోజనం అమలు చేస్తోందని చెప్పారు. పార్లమెంట్ ఆమోదించిన మహిళా బిల్లులలో రానున్న రోజుల్లో చట్టసభల్లో మహిళా ప్రాతినిధ్యం పెరగనుందని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ... తల్లిదండ్రులను కోల్పోయిన సుమారాణికి నెల నెల 4000 రూపాయల ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు. గతంలో వివిధ విభాగాల కింద ఉన్న స్వగృహ హోమ్స్, శిశు గృహాలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు, జువెనైల్ జస్టిస్ వంటి కార్యక్రమాలన్నింటినీ మిషన్ వాత్సల్య కిందకు తెచ్చినట్లు చెప్పారు. తద్వారా చిన్నారుల సంక్షేమం మరింత మెరుగ్గా చేపట్టే అవకాశం కలిగిందన్నారు. తనకు అందుతున్న ఆర్థిక సహాయాన్ని తన కుమార్తె సంక్షేమానికి వినియోగిస్తానన్న సుమారాణిని అభినందించారు. లబ్ధిదారు సుమా రాణి మాట్లాడుతూ... తల్లిదండ్రులు లేని లోటును ప్రభుత్వం తీర్చిందని చెప్పారు. ఏడవ తరగతిలోనే తండ్రిని కోల్పోయానని, కరోనా రెండవ విడతలో (సెకండ్ వేవ్) లో తల్లిని కోల్పోయి నట్లు చెప్పారు. తనను చూసేవారు ఉన్నా, చదివించే వారు లేరని పేర్కొన్నారు. కానీ పీఎం కేర్ ద్వారా తాను చదువు కొనసాగించి నర్సింగ్ పూర్తి చేయగలిగానని చెప్పారు.కార్యక్రమం చివరిలో ఒకటవ తరగతిలో చేరబోతున్న చిన్నారులకు "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి సిహెచ్. శ్రీలక్ష్మి, అర్బన్ సిడిపిఓ నరసమ్మ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, ఏఎన్ఎం లు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు చేసిన మోసాన్ని

# ప్రజల్లోకి తీసుకెళ్లాలి : బొత్స



కాకినాడ, జూన్ 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

కాకినాడలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్యనారాయణ హాజరయ్యారు జిల్లాలు ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ముఖ్య నేతలు సమావేశానికి హాజరయ్యారు రాబోయే ఐదు వారాలపాటు పార్టీ కార్యక్రమాలను జనాల్లోకి తీసుకుని వెళ్లాలని సూచించారు బొత్స.. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చదివి వినిపించారు ఆ వాగ్దానాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని క్యాడర్ కి సూచించారు... సాధ్యం కానీ హామీలు ఇచ్చి చంద్రబాబు ప్రజలను వంచనకు గురి చేశాడని ఫైర్ అయ్యారు బొత్స సత్యనారాయణ.. గ్రామాల వారీగా సమావేశాలు పెట్టుకుని నియోజకవర్గ కోఆర్డినేటర్లు అవగాహన కల్పించాలని... ప్రతి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా బాధ్యత తీసుకోవాలని సూచించారు.. మండలాల వారీగా ప్రత్యేకంగా ప్రభుత్వం చేసిన మోసాలను వివరించాలని అన్నారు..జగన్ సత్తెనపల్లి టూర్ లో ఎంత డ్రామా ఆడారని,ఎస్పీ ముందు ఏమి చెప్పాడు? తర్వాత ఏమి చెప్పాడని గుర్తు చేశారు బొత్సచట్టాన్ని చేతిలోకి తీసుకుని పది కేసులు పెడితే వైసీపీ కార్యకర్తలు బెదరరని విమర్శించారుచట్టం ఎప్పుడు నీ చుట్టం కాదని చంద్రబాబుపై ఫైర్ అయ్యారు.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు గురించి అడిగితే తోక కత్తిరిస్తావా? తాట తీస్తావా అని ప్రశ్నించారు మీ పార్టీ లో ఉన్న వాళ్ల కి తోకలు ఉన్నాయమో అని ఎద్దేవా చేశారు కూటమి చేసిన మోసాన్ని ప్రజలు కి చెప్పాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వం మెడలు వంచి వాగ్దానాలు అమలు చేయించాలని ఏడాది కాలం గా ఏమి చేశారని అడిగితే అసహనం పెరుగిపోతుందని సమావేశంలో చర్చించారు టక్కు టమరా విద్యలు తో మోసం చేస్తానంటే పోరాటం చేస్తామని ,కాకినాడ లో షిప్ లు,బియ్యం సీజ్ అన్నారు ..ఏమి అయిందమనిదాని వలన సివిల్ సప్లై మంత్రికి లాభం వచ్చిందని సెటైర్లు వేశారు ఎమ్మెల్సీ బొత్స.. డైవర్షన్ కోసం కేసులు పెడుతున్నారని సహనం కొల్పోయి టీ డీ పీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా మాట్లాడుతూ పవన్ షణ్ముఖ వ్యూహం మేనిపెస్టో అమలు చేయాలని,కుమార స్వామి పేరు మీద విడుదల చేసిన మేనిపెస్టో లోని హామీలు ను పవన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు,కాపు లకు ఐదేళ్లలో 15 వేలు కోట్లు ఇస్తానని పవన్ చెప్పారని హామీలు అమలుకు కాలర్ పట్టుకుని అడుగుతామని, చంద్రబాబు ఎన్నికల్లో 143 హామీలు ఇచ్చాడని,చంద్రబాబు చేసిన వంచన ను ప్రజలలోకి తీసుకుని వెళ్ళాలని కార్యకర్తలకు సూచించారు,

# గోరింటాకుతో బాలత్రిపుర సుందరిదేవికి అలంకరణ



భీమవరం జూన్ 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారికి గోరింటాకులతో పూజ చేసి అలంకరణ చేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అధ్వర్యంలో అమ్మవారికి కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆషాఢ మాసం ప్రారంభం సందర్భంగా మొదటి శుక్రవారం రోజున అమ్మవారికి ప్రతి ఏడాది గోరింటాకు ఆకులతో పూజ చేసి అలంకరణ చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అమ్మవారికి పూజ చేసిన గోరింటాకు లను భక్తులకు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నిదానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పది

**- రామరాజు తోటలోని శ్రీమావుళ్ళమ్మ ఆలయంలో అన్న సమారాధన**



భీమవరం జూన్ 27,(తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అన్నిదానాలకెల్ల అన్నదానం ఎంతో గొప్పదని, దైవ కార్యక్రమాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం భగవంతుని మెచ్చే కార్యక్రమమని పలువురు వక్తలు అన్నారు. భీమవరం 36వ వార్డు రామరాజు తోటలో మావుళ్ళమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి (చిన మావుళ్ళమ్మ) 40వ జాతర మహెూత్సవాలు ముగింపు సందర్భంగా శుక్రవారం అన్న సమారాధన నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి మహా నివేదన చేశారు. అమ్మవారి మహా నివేదనకు హారతులు ఇచ్చి అన్న సమారాధనను నిర్వహించారు. వేలాది మంది భక్తులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు. 5 రోజులపాటు అమ్మవారి జాతర మహెూత్సవాలను నిర్వహిస్తున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రామాయణం సుదీర్ బాబు, రేవూరి గోగురాజు, రావూరి సుందరావు, రాజా, సభ్యులు, అల్లు శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పటిష్ట అమలుకు

# సమన్వయంతో పనిచేయాలి





**జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**

అమలాపురం, జూన్ 27, (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

షెడ్యూల్ కులాలు, తెగల వారిపై అన్యాయంగా దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమలాపురం కలెక్టరేట్ లో 2025 రెండో త్రైమాసానికి సంబంధించి కమిటీ సభ్యులతో జిల్లా స్థాయి పౌర హక్కుల రక్షణ, ఎస్సీ, ఎస్టీలపై దురాగతాల నివారణ చట్టం అమలుపై ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలు, తెగల అట్రాసిటీ కింద నమోదైన కేసులు సత్వరం పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. కేసుల సత్వర విచారణకు అవసరమైన ధృవ పత్రాలు ఎప్పటికప్పుడు జారీ చేయాలన్నారు. నిజమైన బాధితులకు న్యాయం జరిగినప్పుడే చట్టం యొక్క ఉద్దేశం నెరవేరుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రక్షణ కొరకు ఏర్పాటైన చట్టాల పటిష్ట అమలుకు పోలీస్, న్యాయ, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ త్రైమాస కాలంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణ, బాధితులకు పరిహారాల పంపిణీ పురోగతిని సమీక్షించి పౌరులందరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించే రాజ్యాంగ మౌలిక స్ఫూర్తికి అనుగుణంగా ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక చట్టాలను అధికారులు పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. బాధితులకు పరిహారం, ఉపాధి కల్పన విషయంలో జాప్యం జరగకుండా పటిష్టంగా అమలు చేయాలన్నారు. శాంతియుతమైన సామరస్యమైన పౌరజీవనాన్ని పెంపొందించేందుకు ఈ చట్టాల గురించి అన్ని వర్గాల ప్రజలకు సమగ్రమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ వర్గాల వారికి ఆర్థిక సామాజిక రంగాల్లో సమాన అవకాశాలను పొందేందుకు సామాజిక న్యాయం అందించేందుకు అగ్రవర్ణాల అత్యాచారాల నుంచి రక్షణ పొందేందుకు ఈ చట్టం రూపొందించబడిందన్నారు .అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించి దళితులకు ఎక్కడా అన్యాయం జరగకుండా సామాజిక రుగ్మతలను అరికట్టాలన్నారు జిల్లావ్యాప్తంగా మొత్తం 66 కేసులు నమోదు కాగా, వీటిలో 47 కేసులు ప్రాథమిక విచారణ దశలో, 20 కేసులుచార్జి సీటుదశలో ఉన్నాయన్నారు. బాధితులకు రూ 41 లక్షల 25 వేలు పరిహారాలుగా చెల్లించాల్సి ఉందని ప్రభుత్వం నుంచి మంజూరు వచ్చిన వెంటనే అందించడం జరుగుతుందన్నారు. గత సమావేశపు తీర్మానాలపై తీసుకున్న చర్యలను సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారిని పి.జ్యోతిలక్ష్మి దేవి వివరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తు, విచారణ, కోర్టు కేసుల్లో శిక్ష, బాధితులకు పరిహారం అంశాలపై పోలీస్, రెవెన్యూ అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, అడిషనల్ ఎస్పీ ప్రసాద్, డిఎస్పీలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక

# సురేంద్రన్న ఆరోగ్య రక్ష ఉచిత వైద్య శిబిరం




**కళ్యాణదుర్గం, జూన్ 27 (తెలుగు రాష్ట్రం విలేఖరి):** కళ్యాణదుర్గం నియోజకవర్గ బోరంపల్లి గ్రామంలో సురేంద్రన్న ఆరోగ్య రక్ష కార్యక్రమం నిర్వహించబడుతున్నది. నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని వారికి ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకూడదని భావించి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 29 న నిర్వహించబడుతుందని కావున ఆదివారం బోరంపల్లిలో ఉదయం ప్రారంభమై సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడుతుందని గుండె కంటి బిపి షుగర్ ఇతర సమస్యల మీద ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సమస్య తీవ్రతగా ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు గ్రామ నాయకులు, ప్రజలందరూ ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.

# కోనేరు ఆధునికీకరణ పనులను ప్రారంభించిన టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం, జూన్ 27 (తెలుగురాష్ట్రం విలేఖరి):** పట్టణంలో అధ్వానంగా ఉన్న పురాతన కోనేరుకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధునికీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా ఈ కోనేరును ఎవరు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వంలోనే ఈ కోనేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎరిక్షన్ బాబు తెలిపారు. దీంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఆలయాల కమిటీ సభ్యులు, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యువకుల ఆధ్వర్యంలో గుడి రహస్యం షార్ట్ ఫిలిం



**టి నర్సాపురం, జూన్ 27(తెలుగు రాష్ట్రం విలేఖరి):** టీ. నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామంలోని యువకుల ఆధ్వర్యంలో గుడి రహస్యం అనే షార్ట్ ఫిలిం తీస్తున్నట్లు డైరెక్టర్ అభి తెలిపారు. హర్రర్ అండ్ సస్పెన్స్ తో కూడిన కథనంతో షార్ట్ ఫిలిం తీస్తున్నట్లు చెప్పారు. టీ.నరసాపురం మండలంలోని పలు లోకేషన్లలో చిత్రీకరణ చేయనున్నట్లు తెలిపారు.వినాయకుని గుడి వద్ద శుక్రవారం ముహూర్తం షార్ట్ తీశారు. ప్రేక్షకులను ఎంతో అలరిస్తుందని దర్శకుడు అభి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**వి.ఆర్. పురం, జూన్ 27 (తెలుగు రాష్ట్రం విలేకరి):** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజుపేట కాలనీ గ్రామంలో వనవాసి కళ్యాణ ఆశ్రమం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 వరకు ఏర్పాటు చేయడం జరిగింది, వనవాసి కళ్యాణ ఆశ్రమం ద్వారా మెడికల్ క్యాంపు నిర్వహించి పేదలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని గుండె జబ్బులు, క్యాన్సర్, కిడ్నీ వ్యాధులకు, లివర్ టీవీ మొదలగు పెద్ద జబ్బులకు ఉచితంగా ఆపరేషన్ విశాఖపట్నం వారి కార్పొరేట్ హాస్పిటల్ వనవాసి కళ్యాణం ఆశ్రమం హాస్పిటల్లో పది లక్షల నుండి ఇరవై లక్షల వరకు ఆపరేషన్లకు ఖర్చు మా సంస్థ భరిస్తుందని పేషెంట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచు కొగలరాని తెలియపరిచారు. ఆరోగ్యంగా ఉండాలని మండల కోఆర్డినేటర్ ఐ వి వి ప్రసాద్ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు బ్యాంక్ ఎకౌంటు తప్పనిసరిగా క్యాంపుకు వచ్చేటప్పుడు తీసుకురావాలని మండల ప్రజానీకానికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పేషెంట్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం వద్ద లగ్జరీ రిసార్ట్



**పోలవరం, జూన్ 27(తెలుగు రాష్ట్రం విలేకరి):** పోలవరం ప్రాజెక్టు సమీపాన మెగ్లాన్ లీజర్స్ సంస్థకు ప్రభుత్వం భూమిని కేటాయించింది. ఇక్కడ రూ.255 కోట్ల వ్యయంతో ఒక ఫైవ్ స్టార్ లగ్జరీ రిసార్ట్ను నిర్మించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పర్యాటక రంగానికి ఊతమిస్తుందని, దీని ద్వారా స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అధికారులు అన్నారు. రానున్న రోజుల్లో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు.

# సిపిఐ 2 వ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



**చింతలపూడి, జూన్ 27 (తెలుగురాష్ట్రం విలేకరి):** భారత కమ్యూనిస్టు పార్టీ ఏలూరు జిల్లా 2వ మహాసభలు జయప్రదం చేయడం కోసం శుక్రవారం చింతలపూడిలో జనసేవాదళ్ శిక్షణ శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ. కృష్ణ చైతన్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన సేవాదళ్ కార్యకర్తలు ఉన్నతమైన విలువలు కలిగి ఉండాలని తమని తమను రక్షించుకుంటూ ఈ దేశ ప్రజల రక్షణ కోసం పాటుపడాలని ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ముందుండి సహాయ పడాలని శ్రమదానం చేయడం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తో పాటు దేశంలో పెట్రేగి పోతున్న మతోన్మాద శక్తులను అడ్డుకోవడం కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. శిక్షణా శిబిరం ముగిసిన తర్వాత చింతలపూడి కొత్త బస్టాండ్ నుంచి ఫైర్ స్టేషన్ సెంటర్ వరకు జన సేవాదళ్ కవాతు నిర్వహించారు. జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు మామిళ్ళపల్లి వసంతరావు మాట్లాడుతూ జులై 5 తేదీన చింతలపూడి పట్టణంలో జరుగుతున్న జిల్లా మహాసభ ప్రదర్శనకు మూడు వేల నుంచి 4 వేల మంది వరకు ప్రజలు హాజరు అవుతారని అంచనా ఉందని ఈ ప్రదర్శన సభ సజావుగా నడపడంలో జనసేవా దళ్ కార్యకర్తలు అంకితభావంతో పని చేసి మహాసభ విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జనసేవ దళ్ ఇన్స్ట్రక్చర్ కామ్రేడ్ మురళి,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి తోర్లపాటి బాబు,సహాయ కార్యదర్శి దొంత కృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కో కన్వీనర్ తొర్లపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యేలు



**చీరాల, జూన్ 28 (తెలుగురాష్ట్రం విలేకరి):** నల్ల బర్లీ పొగాకు కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఇప్పటికే 277 కోట్ల రూపాయలను ఇందుకు కేటాయించిందని పర్చూరు, చీరాల ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, కొండయ్య తెలిపారు. శుక్రవారం చీరాలలో ఏర్పాటుచేసిన పొగాకు కొనుగోలు కేంద్రాలను సందర్శించి బేళ్ళను పరిశీలించారు. కొనుగోళ్లు జరుగుతున్న తీరును రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్య పడనవసరం లేదని, చివరి వరకు ఆదుకుంటామన్నారు.

# గాయత్రి పెట్రోల్ బంకును ప్రారంభించిన కలెక్టర్ వెంకట మురళి



**చీరాల, జూన్ 27 (తెలుగు రాష్ట్రం విలేకరి):** నియోజకవర్గ పరిధిలోని కర్లపాలెం రోడ్డులో ఎఫ్ సి ఐ గోడౌన్స్ ప్రక్కన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు తనయుడు వేగేశన రాకేష్ వర్మ గాయత్రి పెట్రో పవర్ (పెట్రోల్ బంక్ )ని ముఖ్య అతిథులుగా బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య బావుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబు తో కలిసి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ గ్లోరియా ఎమ్ ఆర్ ఓ సలీమా బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గోవర్ధన్ రెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షులు ముక్కామల సాంబశివరావు, కర్లపాలెం మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, పిట్టలవానిపాలెం మండల పార్టీ అధ్యక్షులు అఫ్జల్, తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్ల పెన్ డౌన్





**చీరాల, జూన్ 28(తెలుగు రాష్ట్రం విలేకరి):** రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై పలుదపాలుగా ఉన్నతాధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని గడిచిన ఐదు సంవత్సరాల సర్వీస్ పూర్తి అయిన ఎటువంటి పరిష్కారం చూపలేదని మరియు రేషనలైజేషన్ మరియు ట్రాన్స్ఫర్ ప్రక్రియ అమలు చేయు విధానంలో మాకు తీవ్ర నష్టం జరుగుతుందని కావున మా న్యాయపరమైన డిమాండ్లకు పరిష్కారం చూపేవరకు మేము పెన్ డౌన్ చేస్తూ శాంతియుతంగా నిరసన తెలియజేయటానికి తీర్మానించడం జరిగిందని చీరాల నియోజకవర్గ వేటపాలెం మరియు చీరాల మండల గ్రామ సర్వేలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ న్యాయపరమైన డిమాండ్లను తెలియజేశారు. 1.చూచిక 1మరియు 3,4 ప్రకారం స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా సచివాలయ సిబ్బందిని హేతుబద్ధీకరణ చేస్తున్నారు. భూ సర్వేర్ లు అయిన మాకు జనాభా ప్రతిపాదికన కాకుండా రెవెన్యూ విలేజ్ విస్తరణమేరకు హేతుబద్ధీకరణ చేయాలని తెలపడమైనది. 2.సూచిక 4 ప్రకారం హేతుబద్ధీకరణ చేస్తున్న సర్వేయర్లను వారి సమ్మతితో కౌన్సిలింగ్ ద్వారా ప్రక్రియ చేసి మహిళా ఉద్యోగులు మరియు కుటుంబ పోషణ నిమిత్తము ఇతర డిపార్ట్మెంట్లకు వివిధ స్థానాలకు పంపే ముందు ఉద్యోగుల సమ్మతి మేరకు జరగాలి మరియు వారికి స్పెషల్ అలెవెన్స్ కల్పిస్తూ ఒకే డిపార్ట్మెంట్ సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ వారికి పదోన్నతులు కల్పించాలి. 3.ప్రమోషన్స్ ఇచ్చి ట్రాన్స్ఫర్ చేయాలి 4.రేషనలైజేషన్పూర్తి చేసి ట్రాన్స్ఫర్ ఇవ్వండి.రేషనలైజేషన్ప్రక్రియను సీనియార్టీ ప్రాతిపాదన ప్రకారం చేయాలి5.సర్వే డిపార్ట్మెంట్ లో ఉన్నటువంటి ఉద్యోగులందరినీ టెక్నికల్ డిపార్ట్మెంట్ చేస్తూ టెక్నికల్ పే స్కేల్ ఇవ్వవలెను. మరియు భూ సర్వే ఫీల్డ్ వర్క్ లో ఫారెస్ట్ లో ముళ్లపోదలో వెళ్లి సర్వే చేసే మాకు రిస్క్ అలవెన్స్ అందజేయాలి 6.సర్వే డిపార్ట్మెంట్లో ఉన్నటువంటి గ్రామ సర్వేల విధులకు ఆటకం కలగకుండా సర్వే పనులను బాధ్యతలు లీవ్ అప్రూవల్ డిడిఓ పవర్ ఇతర పరిపాలన సౌలభ్యం గల అంశాలు అన్నిటిని సర్వే శాఖకు బదిలీ చేయవలెను. 7.సూచిక 5 ప్రకారం మండల స్థాయి అధికారికి ఉన్న స్థానిక గ్రామస్థాయి ఉద్యోగులకు సడలింపు చేస్తూ జీవో నెంబర్ 5 ను సవరించండి 7(1) గ్రామస్థాయి ఉద్యోగులమైన మాకు సొంత మండలాలలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలి. 7(2) అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలి అంతర్ జిల్లా బదిలీల్లో మ్యూచువల్ మెడికల్ స్పౌస్ హ్యాండీక్యాప్ మరియు ఇతర అవకాశాలను అంశాలను బేస్ చేసుకుని బదిలీలు ఇవ్వాలి. 8. ఇప్పటివరకు రిసర్వే జరిగిన వాటికి గత ఐదు సంవత్సరాలలో మరియు ప్రస్తుతం రెండు దశల్లో ఉన్న వాటికి టీఏడీఏ బిల్లులు జిటిజివి అమౌంట్ రావాలి. 9. డిపార్ట్మెంట్లో అధిక పని భారం వలన ప్రొబిషన్ డిక్లేర్ కాకుండా ఇప్పటివరకు 15000 జీతంతో డిపార్ట్మెంట్లో జరిగిన హైటెక్నికల్ వర్క్ చేస్తూ జీవిత భారం మోస్తున్న గ్రామ సర్వే ఉద్యోగులను తక్షణం రెగ్యులర్ చేస్తున్నట్లు విధివిధానాలు త్వరగా ఇవ్వవలెను.రిసర్వే ప్రాజెక్టుకు తగిన పరికరాలు తగిన సమయం ఇవ్వకుండా ఆర్.ఓ.ఆర్. సెటిల్ చేయకుండా హడావుడితో అధిక ఒత్తిడి చేస్తున్నారు. కావున తగిన పరికరాలు నిర్దిష్ట టార్గెట్ తగ్గించి న్యాయమైన రీ సర్వే రికార్డ్స్ పొందుపరచడానికి దోహదపడాలి.కావున పై విషయాలను అన్ని సహృదయంతో అర్థం చేసుకొని గ్రామ సర్వేయర్లు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చర్చిలు జరిపి మా గ్రామ సర్వేలందరికీ మంచి చేస్తారని ఆశిస్తూ మాకు న్యాయం చేసేదాకా ఈ నిరసన తెలియజేస్తూ ఉంటామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం గ్రామ సర్వేలు పాల్గొన్నారు.

# గిల్ సేనకు మరిన్ని కష్టాలు

## రెండో టెస్టుకు కీలక ప్లేయర్ దూరం!

లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లో ఐదు సెంచరీలు సాధించినప్పటికీ టీం ఇండియా ఓడిపోయింది. ఇందుకు చాలా కారణాలున్నాయి. అయితే ఇప్పుడు వాటన్నటినీ మర్చిపోయి ఎడ్జ్‌బాస్టన్‌లో జరుగుతున్న 2వ టెస్ట్ మ్యాచ్‌కు టీమిండియా సన్నాహాలు ప్రారంభించింది. ఈ మ్యాచ్ జూలై 2 నుండి ప్రారంభమవుతుంది. కానీ ఈ మ్యాచ్‌కు ముందు, గిల్ సేనకు భారీ ఎదురు దెబ్బ తగిలేలా ఉంది. లీడ్స్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు తీసిన జస్‌ప్రీత్ బుమ్రా ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మ్యాచ్‌కు దూరమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. నిజానికి, లీడ్స్ టెస్ట్‌లో భారత్ ఓటమికి ప్రధాన కారణం బౌలింగ్ వైఫల్యమే. బుమ్రా తప్ప మరే ఇతర బౌలర్ సమర్థవంతంగా రాణించలేకపోయాడు. ఇప్పుడు స్పీడ్ స్టర్ గనక 2వ టెస్ట్‌కు దూరమైతే భారత జట్టుకు మరిన్ని సమస్యలు తప్పవు. నిజానికి, టెస్ట్ సిరీస్ ప్రారంభానికి ముందే, జస్ప్రీత్ బుమ్రా 5 మ్యాచ్‌లలోనూ ఆడటం లేదని వార్తలు వచ్చాయి. అతను కేవలం 3 టెస్ట్ మ్యాచ్‌లలో ఆడతాడని సెలెక్టర్లు



చెప్పుకొచ్చారు. ఇప్పుడు ఇదే విషయంపై టీం ఇండియా మాజీ కోచ్ రవిశాస్త్రి మాట్లాడుతూ, 'బుమ్రా ఏ మూడు మ్యాచ్‌లు ఆడతాడనేది పెద్ద ప్రశ్న. బుమ్రా 3 మ్యాచ్‌లు మాత్రమే ఆడతాడని నివేదిక నిజమైతే, అతను రెండవ టెస్ట్ మ్యాచ్‌కు దూరంగా ఉంటాడు. ఎందుకంటే బుమ్రా లార్డ్స్‌లో జరుగుతున్న మూడవ మ్యాచ్‌లో ఆడాలనుకుంటున్నాడు. లార్డ్స్ మైదానం ఫాస్ట్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది. కాబట్టి బుమ్రా ఇక్కడ బాగా బౌలింగ్ చేయగలడు'

'లార్డ్స్ టెస్ట్ మ్యాచ్ కు ముందు బుమ్రాకు తగినంత విశ్రాంతి ఇవ్వాలి. ఒక వేళ అతను ఎడ్జ్ బాస్టన్ లో ఆడితే, అతను లార్డ్స్ లో ఆడలేడు. ఎందుకంటే రెండు మ్యాచ్ ల మధ్య నాలుగు రోజుల గ్యాప్ మాత్రమే ఉంది. అయితే, బుమ్రాను ఏ టెస్టుల్లో ఆడించాలో, ఏ టెస్టులు ఆడకూడదో జట్టు యాజమాన్యం నిర్ణయం తీసుకుంటుంది. రెండో టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రాను ఆడించకపోతే, ఆ టెస్ట్ మ్యాచ్‌లో కూడా భారత్ ఓడిపోయే ప్రమాదం ఉంది. తొలి టెస్ట్ మ్యాచ్‌లో బుమ్రా చాలా ఓవర్లు వేశాడు. ఇప్పుడు అతనికి విశ్రాంతి అవసరం. అలాగే, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో టీమ్ ఇండియా రికార్డు చాలా పేలవంగా ఉంది. అందువల్ల, రెండో టెస్ట్‌లో జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో చూసేందుకు ఆసక్తి గా ఎదురుచూస్తున్నాను' అని రవిశాస్త్రి పేర్కొన్నారు. ఎడ్జ్‌బాస్టన్‌లో తొలి విజయం కోసం టీమ్ ఇండియా చాలా సంవత్సరాలుగా ఎదురుచూస్తోంది. ఎందుకంటే భారత జట్టు ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో భారత జట్టు చాలాసార్లు గెలుపుకు దగ్గరగా వచ్చి ఓడిపోయింది లేదా డ్రా చేసుకుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో టీమ్ ఇండియా ఏడు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో మూడుసార్లు ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోయింది.

# 3 మ్యాచ్‌ల్లో వైభవ్ విధ్వంసం..

## ఈసారి ఇంగ్లాండ్‌లో !

భారత్, ఇంగ్లాండ్ మధ్య U19 ODI సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ హోవ్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు వైభవ్ సూర్యవంశీ, టీమ్ ఇండియా కెప్టెన్‌తో కలిసి చేసిన విధ్వంసం ఇంగ్లాండ్ అండర్ 19 జట్టును సందిగ్ధంలో పడేసింది. ఆ వివరాలు ఇంగ్లాండ్‌తో జరుగుతోన్న అండర్-19 వన్డే సిరీస్‌లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసం సృష్టించాడు. తన జట్టు కెప్టెన్ ఆయుష్ మాత్రేతో కలిసి అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అండర్ 19 వన్డే సిరీస్‌లో భారత్ తరపున వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రే ఓపెనింగ్ దిగారు. పరుగుల వరద పారించి.. ఇంగ్లాండ్‌పై తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. జూన్ 27న హోవ్‌లో భారత్, ఇంగ్లాండ్ అండర్ 19 జట్ల మధ్య తొలి వన్డే మ్యాచ్ జరగనుంది. దీనికి ముందు వైభవ్ సూర్యవంశీ, ఆయుష్ మాత్రేతో కలిసి 3 మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ పార్టనర్‌షిప్ దిగాడు. ఆ 3 మ్యాచ్‌ల్లో, వారిద్దరూ కలిసి 81 బంతుల్లో 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ సమయంలో వారిద్దరూ కలిసి 25 బౌండరీలు కొట్టారు. అందులో 5 సిక్సర్లు, 8 ఫోర్లు వైభవ్ సూర్యవంశీ.. 12 ఫోర్లు ఆయుష్ మాత్రే బాదాడు.

### ఇంగ్లాండ్‌పై తొలిసారి ఓపెనింగ్..

ఇప్పటివరకు మూడు %ఖ19 ఉణ×%లలో తన కెప్టెన్‌తో కలిసి 123 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పిన




వైభవ్ సూర్యవంశీ.. మొత్తంగా 5 సిక్సర్లు, 20 ఫోర్లతో ఇంగ్లాండ్‌కు సవాల్ విసిరారు. హోవ్‌లో జరగనున్న %ఉణ×% భారత అండర్ 19 జట్టు తరపున వైభవ్, ఆయుష్ ఓపెనింగ్ నాలుగోసారి దిగబోతున్నారు. అంతకుముందు వీరిద్దరూ కలిసి ఓపెనింగ్ చేసిన మూడు మ్యాచ్‌లు బంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంకలతో జరిగాయి. ఇంగ్లాండ్ U19 జట్టుతో ప్రారంభం కానున్న సిరీస్ అనేక విధాలుగా ప్రత్యేకమైనదని చెప్పాలి. కుడిచేతి వాటం ఆయుష్ మాత్రే, ఎడమచేతి వాటం వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఈసారి వీక్షకులను ఆకట్టుకుంటుంది అనడంలో సందేహం లేదు.

# ఇక టీమిండియాకు అస్సామే

ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ఈ సిరీస్‌లోని ప్రతి మ్యాచ్‌కు ముందుగానే జట్టును ప్రకటిస్తోంది. ఈసారి రెండవ టెస్ట్ మ్యాచ్ కోసం 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్టును ఎంపిక చేసింది. మొదటి టెస్ట్ జట్టులో ఉన్న ఏ ప్లేయర్‌ను తొలగించకపోగా.. వారితో పాటు మరో ఆటగాడు బరిలోకి దిగుతున్నాడు.




తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌ను ఓడించిన ఇంగ్లీష్ టీం.. రెండో మ్యాచ్‌లోనూ విజయం సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. లీడ్స్ టెస్ట్‌లో విజయం అనంతరం రెండు రోజులకు.. తన తదుపరి మ్యాచ్‌కు తుది జట్టును ప్రకటించింది ఇంగ్లాండ్. ఈసారి టీంలోకి ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ పునరాగమనం చేయనున్నాడు. గత నాలుగైదు సంవత్సరాలుగా గాయాలతో సతమతమవుతున్న అతడు.. జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే రెండో టెస్ట్ మ్యాచ్‌కు బరిలోకి దిగుతాడు. 4 సంవత్సరాల తర్వాత ఆర్చర్.. మళ్లీ టెస్ట్ మ్యాచ్ ఆడనున్నాడు.

### భారత్‌తో ఆడిన చివరి టెస్ట్..

జూన్ 26, గురువారం %జుజదీ% 5 టెస్ట్‌ల సిరీస్‌లోని రెండవ మ్యాచ్ కోసం 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. లీడ్స్ టెస్ట్‌లో తలబడిన జట్టుతో పాటు జోఫ్రా ఆర్చర్ కూడా చోటు దక్కించుకున్నాడు. ఇంగ్లాండ్ జట్టులో బౌలర్లకు అనుభవం లేమి ఉండటంతో.. ఇప్పుడు ఆర్చర్ ఎంట్రీ ఆ జట్టుకు బలాన్ని చేకూరుస్తుంది. ఆర్చర్ తన 13 టెస్ట్ మ్యాచ్ కెరీర్‌లో 42 వికెట్లు పడగొట్టాడు. యాదృచ్ఛికంగా, ఈ 30 ఏళ్ల స్టార్ పేసర్ టీం ఇండియాతో తన చివరి టెస్ట్ ఆడాడు. ఫిబ్రవరి 2021లో భారత పర్యటనలో ఆర్చర్ తన కెరీర్‌లో 13వ టెస్ట్ మ్యాచ్ ఆడాడు.

ఐపీఎల్, కౌంటీలలో తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న ఆర్చర్.. ఈ సంవత్సరం ప్రారంభంలో ఛాంపియన్స్ ట్రోఫీ, ఆ తర్వాత %ఖూా% 2025 సీజన్‌లో ఎలాంటి ఫిట్‌నెస్ సమస్యలు లేకుండా ఆడాడు. ఇటీవల ఇంగ్లాండ్‌లోని కౌంటీ ఛాంపియన్‌షిప్ ఆడిన ఆర్చర్.. 18 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 32 పరుగులకు 1 వికెట్ పడగొట్టాడు. సో.. ఈ ప్రదర్శన, ఫిట్‌నెస్ ప్రమాణాలకు పరిగణనలోకి తీసుకుని ఆర్చర్‌ను సెలెక్టర్లు రెండో టెస్టులో ఎంపిక చేశారు.

### రెండో టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు..

బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడాన్ కార్స్, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఓల్లీ పోప్, జో రూట్, జామీ స్మిత్, జోష్ టంగ్, క్రిస్ వోక్స్

# వ్యక్తిగత జీవితం కన్నా.. క్రికెట్‌కే కేఎల్ రాహుల్ ప్రాధాన్యం: హేమంగ్ బదానీ




టీమ్‌ఇండియా క్రికెటర్ కేఎల్ రాహుల్ వ్యక్తిగత జీవితం కన్నా క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తున్నాడని ఐపీఎల్ ఫ్రాంఛైజీల్లో ఒకటైన దిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్ హేమంగ్ బదానీ కొనియాడాడు. మార్చిలో తొలిసారి తండ్రిగా మారిన రాహుల్ కుటుంబంతో సమయం గడపడాని కంటే, ఇంగ్లాండ్ పర్యటనకు ప్రాముఖ్యం ఇచ్చాడన్నాడు.

టెస్ట్ క్రికెట్‌కు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తమ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ప్రస్తుతం భారత జట్టులో కేఎల్ రాహుల్ అత్యంత సీనియర్ బ్యాటర్‌గా మారాడు. మార్చిలో అతడి భార్య అతియాశెట్టి మొదటి బిడ్డకు జన్మనిచ్చారు. ఈనేపథ్యంలో కుటుంబంతో సమయం గడపడానికంటే అతడు టీమ్‌ఇండియాకు ఆడటానికే ప్రాధాన్యం ఇచ్చాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో కేఎల్ రాహుల్ స్వచ్ఛందంగా భాగమయ్యాడు. శతకం కూడా బాదాడు. అలాగే లీడ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్, రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ సాధించాడు.

'దేశానికే తొలి ప్రాధాన్యం హేమాంగ్ భాయ్' అని ఇంగ్లాండ్‌కు బయలుదేరే ముందు రాహుల్ తనతో అన్నాడని బదానీ మీడియాకు వెల్లడించాడు. "నేను ఇంగ్లాండ్‌కు భారత జట్టు కంటే కాస్త ముందుగా వెళ్లాలనుకుంటున్నాను. ప్రధాన టెస్ట్ సిరీస్ కంటే ముందు నేను సన్నాహక మ్యాచ్‌లు ఆడాలనుకుంటున్నాను. నాకు వ్యక్తిగత జీవితం కంటే కూడా దేశమే ముఖ్యం' అని కేఎల్ రాహుల్ చెప్పడం నిజంగా గ్రేట్. ఓ సీనియర్ బ్యాటర్‌గా కేఎల్ రాహుల్ తన పాత్ర పోషించాడు" అని హేమంగ్ ఖబదానీ అతన్ని కొనియాడాడు. ఇంగ్లాండ్ టూర్‌లో కేఎల్ రాహుల్ ఇప్పటివరకు మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో, ఇండియా ఏ జట్టు తలపడిన రెండో అనధికార టెస్ట్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో 116, రెండో ఇన్నింగ్స్‌లో 51 పరుగులు చేశాడు. అలాగే లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్.. తొలి ఇన్నింగ్స్‌లో 42, రెండో ఇన్నింగ్స్‌లో 137 రన్స్ సాధించాడు.

# ఆస్పత్రిలో టీమిండియా కెప్టెన్.. సడెన్ గా సూర్యకు ఏమైంది?

**భారత క్రికెట్ జట్టు టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రస్తుతం ఆటకు దూరంగా ఉంటున్నాడు. ఇటీవల ముగిసిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో అద్భుతంగా ఆడిన సూర్య ప్రస్తుతం జర్మనీలో ఉన్నాడు. తాజాగా శస్త్ర చికిత్స జరగడంతో తన ఆరోగ్య పరిస్థితి గురించి అభిమానులకు సమాచారం అందించారు. గత కొంత కాలంగా స్పోర్ట్స్ హెర్నియాతో బాధపడుతోన్న ఈ మిస్టర్ 360 ప్లేయర్ ఐపీఎల్ పూర్తయిన వెంటనే జర్మనీ వెళ్లాడు. అక్కడే శస్త్ర చికిత్స చేయించుకున్నాడు. ఇప్పుడు అదే విషయాన్ని సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. స్పోర్ట్స్ హెర్నియాకు శస్త్రచికిత్స విజయవంతమైందని తన హెల్త్ అప్డేట్ ఇచ్చాడు. 'స్పోర్ట్స్ హెర్నియాకు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం నేను వేగంగా కోలుకుంటున్నానని చెప్పేందుకు ఎంతో సంతోషంగా ఉంది. క్రికెట్ మైదానంలోకి అడుగు పెట్టేందుకు నేను ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను'.**

ప్రస్తుతం పూర్తిగా బెడ్ కే పరిమితమైన సూర్య కోలుకోవడానికి సుమారు 6 నుంచి 12 వారాలు పడుతుందని సమాచారం. కాబట్టి అతను బంగ్లాదేశ్ సిరీస్ కు అందుబాటులో ఉండే అవకాశం లేదు. ప్రస్తుతం సూర్య దృష్టంతా టీ20 ప్రపంచ కప్ 2026 పైనే ఉంది. వచ్చే



ఏడాది భారతదేశం, శ్రీలంకలో జరగనున్న ఈ పొట్టి ప్రపంచకప్ కోసం సూర్య పూర్తిగా సన్నద్ధమవుతున్నాడు. ప్రస్తుతం భారత క్రికెట్ జట్టులో సూర్యకుమార్ యాదవ్ కీలక ఆటగాడు. వన్డేలు, టెస్టుల్లో అతని గణాంకాలు ఎలా ఉన్నా %ు%20 క్రికెట్‌లో సూర్య చాలా అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడు. కాబట్టి అభిమానులు అతను త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నారు. భారత క్రికెట్ జట్టు ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో ఉంది. ఇరు జట్ల మధ్య 5 టెస్ట్‌ల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్ తర్వాత, జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటిస్తుంది. అక్కడ వన్డే, %ు%20 సిరీస్‌లు ఆడనుంది. మొదటి %ు%20 మ్యాచ్ ఆగస్టు 26న , చివరి మ్యాచ్ ఆగస్టు 31న జరుగుతుంది. %ు%20 ప్రపంచ కప్ 2026 ఫిబ్రవరి-మార్చిలో భారతదేశం, శ్రీలంక దేశాల్లో జరుగుతుంది. మొత్తం 20 జట్లు ఈ టోర్నీలో ఆడతాయి. ఈ ప్రపంచ కప్‌లో భారత జట్టుకు సూర్యకుమార్

తెలుగురాష్ట్రం దినపత్రిక



# నిధి అగర్వాల్ వింత అలవాటు.. రాత్రిళ్లు అవి చూడాల్సిందేనట..!

సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే టాలీవుడ్ హీరోయిన్లలో నిధి అగర్వాల్ ఒకరు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్‌తో పాటు, తన గ్లామరస్ ఫోటోషుట్స్‌తో తరచూ నెట్టింట్లో హల్‌చల్ చేస్తూ ఉంటుంది. అంతేకాక, అభిమానులతో చిట్‌చాట్ చేసి ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేయడంలోనూ నిధి ముందుంటుంది. తాజాగా, ప్రతి రోజు రాత్రి తానే చేసే ఒక ఆసక్తికర విషయాన్ని అభిమానులతో పంచుకుంది. రాత్రి సమయంలో నాకు ఒక మర్డర్ మిస్టరీ సినిమా లేదా వెబ్ సిరీస్ చూడడం అలవాటుగా మారింది. కానీ ఇప్పుడు కొత్త కంటెంట్ దొరకడం లేదు. దయచేసి నాకు మంచి మర్డర్ మిస్టరీలు సజెస్ట్ చేయండి. ఏ భాష అయినా సరే! అని నిధి తన ట్వీట్ ద్వారా ఫ్యాన్స్‌ను కోరింది. నిధి ట్వీట్ కు నెటిజన్ల నుంచి ఆశించినంత రెస్పాన్స్ వచ్చిందనే చెప్పాలి. కానీ చాలా మంది కాస్త సెటైరిక్ మూడ్‌లోనే ఆమెకి రిప్లై ఇచ్చారు. రాధే శ్యామ్, బ్రహ్మోత్సవం,ఆచార్య , అజ్ఞాతవాసి సినిమాలు మర్డర్ మిస్టరీలే అంటూ కామెంట్ చేశారు. ఇక "హరి హర వీరమల్లు" సినిమా ఇప్పటివరకు విడుదల కాకపోవడం కూడా మర్డర్ మిస్టరీ అయిపోయిందని ఓ అభిమాని ఫన్నీగా స్పందించాడు. మరికొందరు "ఆదిపురుష్", "ఫ్యామిలీ స్టార్", "శక్తి", "స్పైడర్", "వరుడు", "భోళా శంకర్" వంటి సినిమాల పేర్లను మర్డర్ మిస్టరీలు అంటూ సజెస్ట్ చేశారు. ఇక మేఘాలయ హనీమూన్ కేసు, తేజేశ్వర్ మర్డర్ కేసులాంటివి అసలైన మర్డర్ మిస్టరీలని, వాటి గురించి తెలుసుకోమంటూ కొందరు సలహాల ఇచ్చారు. ఇస్మార్ట్ శంకర్ చిత్రంతో మంచి క్రేజ్ తెచ్చుకున్న నిధి అగర్వాల్ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరి హర వీరమల్లు చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. అలానే రెబల్ స్టార్ ప్రభాస్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది రాజా సాబ్ సినిమాల్లో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ రెండు సినిమాలు పాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో తెరకెక్కుతున్నాయి. హరి హర వీరమల్లు సినిమా జూలై 24, 2025న విడుదలకు సిద్ధమవుతుండగా, ది రాజా సాబ్ మూవీ డిసెంబర్ 5, 2025న థియేటర్లలోకి రానుంది. ఈ రెండు సినిమాల తర్వాత తన కెరీర్ మరో మలుపు తిరుగుతుందన్న ఆశాభావం నిధిలో కనిపిస్తోంది.

# 'సూర్యవంశం' ఐకానిక్ సీన్‌ని రీ క్రియేట్ చేసిన సిద్దార్థ్, శరత్ కుమార్.. వీడియో

'సూర్యవంశం' సినిమాలోని ఐకానిక్ సన్నివేశాన్ని మళ్లీ రీ క్రియేట్ చేశారు నటుడు శరత్ కుమార్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం సూర్యవంశం. దేవయాని, రాధిక శరత్ కుమార్ కీలక పాత్రల్లో నటించారు. 1997లో వచ్చిన ఈ చిత్రం తమిళంలో విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఇదే సినిమాను తెలుగులో విక్టరీ వెంకటేశ్, బాలీవుడ్‌లో అమితాబ్ బచ్చన్ రీమేక్ చేసి సూపర్ హిట్‌ని అందుకున్నారు. అయితే ఈ సినిమాలో ఫ్యామిలీతో కలిసి గ్రూప్ ఫొటో దిగే ఐకానిక్ సన్నివేశం ఉన్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సన్నివేశాన్ని మళ్లీ రీ క్రియేట్ చేశారు. సిద్ధార్థ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 3 %దీఎఖ%. ఈ సినిమాకు శ్రీ గణేష్ దర్శకత్వం వహిస్తుండగా.. శరత్‌కుమార్, దేవయాని, యోగిబాబు, మీతా రఘునాథ్, చైత్ర వంటి ప్రముఖ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాలో సిద్ధార్థ్ తండ్రిగా కనిపించబోతున్నాడు శరత్ కుమార్. జులై 4న ప్రేక్షకుల ముందుకు ఈ సినిమా రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో పాల్గొంది చిత్రయూనిట్. అయిదే ఇదే ఈవెంట్‌లో తన సినిమా ఐకానిక్ సీన్‌ని మళ్లీ రీక్రియేట్ చేశారు శరత్ కుమార్, నటుడు సిద్దార్థ్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక మధ్యతరగతి కుటుంబం సొంత ఇల్లు కొనడానికి పడే పాట్లను, వారి కలలను ఆవిష్కరించే భావోద్వేగభరితమైన కుటుంబ డ్రామాగా ఈ సినిమా రాబోతుంది.





నిక్కీ తంబోలి

# బిగ్‌బాస్9.. ఈసారి చదరంగం కాదు, రణరంగమే

తెలుగు బుల్లితెర ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న బిగ్గెస్ట్ రియాలిటీ షో బిగ్ బాస్ మరోసారి ఫ్యాన్స్ ముందుకు రావడానికి రెడీ అవుతోంది. ఇప్పటికే 8 సీజన్లు పూర్తి చేసుకున్న బిగ్ బాస్ ఇప్పుడు 9వ సీజన్ కు సిద్ధమైంది. దానికి సంబంధించిన ప్రోమోను మేకర్స్ గురువారం అఫీషియల్ గా రిలీజ్ చేయగా, ఆ ప్రోమో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈసారి హోస్ట్ మారుతున్నారని జరిగిన ప్రచారానికి చెక్ పెడుతూ కింగ్ నాగార్జున ఎంతో స్టైలిష్ గా ఎంట్రీ ఇచ్చారు. అయితే ఈ ప్రోమో చూస్తుంటే ఈసారి సీజన్ సరికొత్తగా ఉండబోతుందని అర్థమవుతుంది. కొత్త లోగో తో పాటూ సరికొత్త కాన్సెప్ట్, అన్నింటికీ మించి నాగార్జున ఎనర్జీ ఫ్యాన్స్ కు మరింత కిక్కిచ్చింది. ఆటలో అలుపు వచ్చినంత ఈజీగా గెలుపు రాదని, ఆ గెలుపు రావాలంటే యుద్ధం చేస్తే సరిపోదు, కొన్నిసార్లు ప్రభంజనం కూడా సృష్టించాలని నాగ్ చెప్పి ఈ సీజన్ యొక్క థీమ్ ను చెప్పకనే చెప్పారు నాగ్. ఇకపై ఈ గేమ్ చదరంగం కాదని, రణరంగమని చెప్తూ బిగ్ బాస్ షో లో ఈసారి రూల్స్ మారుతున్నాయని, టాస్క్ లు చాలా ఛాలెంజింగ్ గా ఉండనున్నాయని క్లూ ఇచ్చారు నాగార్జున. టీజర్ లో కాన్సెప్ట్ ను పెద్దగా రివీల్ చేయలేదు కానీ ఈసారి సీజన్ మాత్రం కొత్తగా ఉంటుందని అర్థమయ్యేలా చేశారు. నాగార్జున కేవలం హోస్ట్ గానే కాకుండా షో లో చెప్పినట్టు బిగ్ బాస్ ఇంటిని తన ఇంటిలానే చూసుకునే బాధ్యతను మరోసారి తీసుకున్నారు. ఎప్పటిలానే ఈ సారి కూడా బిగ్ బాస్ కంటెస్టెంట్ల విషయంలో చాలా ఉత్కంఠ నెలకొనగా, ఇప్పటికే సోషల్ మీడియాలో బిగ్‌బాస్9 కంటెస్టెంట్లు వీళ్లే అని పలువురు పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. సెప్టెంబరు నుంచి ఈ సీజన్ ను మొదలుపెట్టాలని షో నిర్వాహకులు ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. దీనిపై బిగ్‌బాస్ యాజమాన్యం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉండగా, ప్రోమో మాత్రం ఓ విషయానికి స్పష్టం చేస్తుంది. బిగ్ బాస్ సీజన్9 పాత సీజన్లలా కాకుండా సరికొత్తగా ఉండనుందని అర్థమవుతుంది.




# ఘాటీ అనుష్క కెరీర్ ని డిసైడ్ చేస్తోందా!

తర్వాత స్వీటీ అనుష్కకు సరైన సక్సస్ పడలేదు. అంటే అనుష్క సక్సస్ చూసి ఏడేళ్లు అవుతుంది. తర్వాత అనుష్క సినిమాలు చేసింది కూడా రెండు..మూడు చిత్రాలే. అందులో ఒకట%సైరా నరసిహారెడ్డి లో గెస్ట్ రోల్ లో కనిపించింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టిమాత్రం ఉమెన్ సెంట్రిక్ చిత్రాలు. కానీ వాటి ద్వారా అనుష్క సాధించింది ఏం లేదు. అవి రెండు చెప్పుకోవడానికి లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు తప్ప అవి బాక్సాఫీస్ వద్ద రాణించని చిత్రాలు గానే మిగిలిపోయాయి. థియేటర్లోకి ఎంత వైలెంట్ గా వచ్చాయో అంతకు మించి సైలెన్స్ గా వెళ్లిపో యాయి. ఈ మధ్యలో అనుష్క కెరీర్ పై రకరకాల ప్రచారం జరిగింది. సినిమాలకు రిటైర్మెంట్ ఇచ్చే స్తుందని...పెళ్లి చేసుకుని బెంగుళూరులో స్థిరపడిపోతుందని...మళ్లీ యోగా టీచర్ గా బాధ్యతలు తీసుకునే ఛాన్స్ ఉందని ప్రచారంలోకి వచ్చింది. కానీ వాటన్నింటిని బ్రేక్ చేస్తూ ఘాటీకి కమిట్ అయింది. అలాగే మాలీవుడ్ లో కత్నార్ అనే మరో చిత్రం లోనూ నటిస్తోంది. ఘాటీ మొదలైన నాటి నుంచి ఆ చిత్రం పూర్వవ్వడానికి ఎంత సమయం పట్టిందో తెలిసిందే. ఈ సినిమాపై ఇంత వరకూ ఎలాంటి బజ్ లేదు. రిలీజ్ కు ఇంకా నెల రోజుల సమయం కూడా లేదు. జూలైలో ఘాటీరిలీజ్ అవుతుంది. ఆ తర్వాత అనుష్క పరిస్థితి ఏంటి అంటే? తెలుగులో కొత్త సినిమాలు వేటికి కమిట్ అవ్వలేదు. అవకాశాలు రాక చేయలేదా? లేక వచ్చినా వద్దనుకుంటుందా? అన్న సందేహం నడుమ అనుష్క డిసైడ్ అయ్యే సమయం ఆసన్నమైంది అన్న మరో వార్త తెరపైకి వస్తోంది. ఘాటీ రిలీజ్ తర్వాత తెలుగులో కొనసాగాలా? ఇతర భాషలపై దృష్టి పెట్టాలా? అన్న అంశంపై ఓ నిర్ణయం తీసుకోనుందిట. కత్నార్‌తో అనుష్క మాలీవుడ్లో ఎంట్రీ ఇస్తోన్న నేపథ్యంలో అక్కడే కొన్నాళ్ల పాటు సీరియస్ గా సినిమాలు చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది.



TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339